తెలంగాణ ప్రభుత్వం - భాషా సంస్కృతిక శాఖ
నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ
తెలంగాణ.
పరీక్షల విభాగం
Regd. No. 425/06
(BOARD FOR PROMOTION OF BHARATH CULTURE AND TRADITIONAL ARTS)
An ISO 9001-2015 Certified Body
C.No.: ICW-QCS-2024-5151190
Government of Telangana - Sangeetha Nataka Academy E.No.: TSNA/DANCE/115
నాట్యాచార్య జి. రంజిత్ కుమార్
పరీక్షల నియంత్రణాధికారి
OFFICE : # 11-29-136, Perini Nrutyalayam, 2nd Bank Colony, Ramnathpuri Road-5, Warangal-506002, Telangana, India.

# పేరిణి నాట్య విశారద కోర్సు ఆగస్టు 2025 - పరీక్షల ప్రకటన

**పేరిణి నాట్య విశారద కోర్స్ లెవల్ పరీక్షలను ఆన్‌లైన్ ద్వారా మరియు ఆఫ్‌లైన్ దరఖాస్తులు సమర్పించవచ్చు.**

పేరిణి నాట్య విశారద కోర్సు లెవల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఈ క్రింది సూచనలు జాగ్రత్తగా చదివి దరఖాస్తును పూరించాలి.

| | పరీక్ష ఫీజుల వివరాలు | | | |
|---|---|---|---|---|
| పేరిణి నాట్య విశారద కోర్సు | లెవల్ - 1 | లెవల్ - 2 | లెవల్ - 3 | లెవల్ - 4 |
| రెగ్యులర్ విద్యార్థులకు | రూ. 2500/- | రూ. 2500/- | రూ. 3000/- | రూ. 3000/- |
| పేరిణి నాట్య విశారద లెవల్ - 1, 2 బ్యాక్‌లాగ్ విద్యార్థులు థియరీ మరియు ప్రాయోగికం 2 పేపర్లు | రూ. 3000/- | - | - | - |
| పేరిణి నాట్య విశారద లెవల్ - 3, 4 బ్యాక్‌లాగ్ విద్యార్థులు థియరీ మరియు ప్రాయోగికం 2 పేపర్లు | రూ. 3500/- | - | - | - |

- ఫీజు **Phonepay / Gpay** నెంబర్ 7013825078 నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీకి చెల్లించగలరు. లేదా నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ వరంగల్ కార్యాలయంలో నేరుగా సంప్రదించి ఫీజులు చెల్లించగలరు.

***పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలు :***

1. సాధారణ రుసుంతో — తేది : 26.06.2025 నుండి 21.07.2025 వరకు
2. రూ. 500/- ఆలస్య రుసుంతో — తేది : 22.07.2025 నుండి 31.07.02025 వరకు

- వరంగల్ వారు కాకుండా ఇతర జిల్లాల నుండి (దూర ప్రాంతాల) వారు రూ. 10/- స్టాంపు కవర్స్ రెండు మీ స్వంత చిరునామా వ్రాసి దరఖాస్తు ఫారంతో జతపర్చాలి.
- పరీక్షలకు సంబంధించిన సమాచారం మరియు హాల్‌టికెట్ వివరాలు మీ పోస్టు చిరునామాకి పంపబడును.
- ***పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు సంబంధిత అకాడమీకి పోస్టు ద్వారా గాని లేదా స్వయంగా కార్యాలయంలో సమర్పించవలసిన చివరి తేదీలు 04.08.2025***
- **విద్యార్థులు సమర్పించిన దరఖాస్తులు పరీక్షల నియంత్రణాధికారి ధృవీకరించి (పరిశీలన అనంతరం) నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ, వరంగల్, తెలంగాణ కార్యాలయంలో గడువులోపు సమర్పించాలి. ఆ తర్వాత అందిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలోను అంగీకరించబడవు.**

## నిబంధనలు :

1. దరఖాస్తులలో పేర్కొన్న వివరాలన్నీ అభ్యర్థుల స్వంత దస్తూరితో ఉండాలి. ఏదైనా తప్పుడు సమాచారం ఇచ్చినట్లయితే అందుకు పూర్తి బాధ్యత అభ్యర్థులే వహించవలసి ఉంటుంది.
2. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు పరిశీలింబడవు. తిరస్కరించబడిన దరఖాస్తులు మరియు ఫీజు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.
3. బ్యాక్‌లాగ్ పరీక్ష రాసే రెగ్యులర్ / ప్రైవేట్ అభ్యర్థులు అంతకుముందు పరీక్షలకు హాజరై, తీసుకున్న మార్కుల జాబితా జిరాక్స్ ప్రతిని దరఖాస్తుతో పాటు జతచేయాలి.
4. పేరిణి నాట్య విశారద కోర్స్ లెవల్ పరీక్షలలో రాసే విద్యార్థులకు 2024 జూలై 1వ తేదీ నాటికి 7 సం॥లు నిండి ఉండాలి. నిర్ణీత వయస్సు కంటే తక్కువ ఉన్న విద్యార్థులు పరీక్ష రాయడానికి అనర్హులు.
5. పేరిణి నాట్య విశారద కోర్సు మొదటి లెవల్ ఉత్తీర్ణులైన విద్యార్థులు, రెండవ లెవల్ పరీక్షలకు హాజరయ్యే వారు మొదటి లెవల్ మార్కుల జిరాక్స్ జాబితా ప్రతిని జతపర్చవలెను.
6. పేరిణి నాట్య విశారద కోర్సు పేపర్ (థియరీ) – 1, పేపర్ (ప్రాయోగికం) – 2 గా నిర్వహించబడును. ఇందులో ఏ ఒక్కటి తప్పిన తిరిగి రెండు పేపర్లు వ్రాయాల్సి ఉంటుంది.
7. వయస్సు ధృవీకరణకు సంబంధించిన ఆధార్ జిరాక్స్ / బర్త్ సర్టిఫికేట్ / స్కూల్ స్టడీ సర్టిఫికేట్ జిరాక్స్ ప్రతి జతచేయవలసి ఉంటుంది.
8. పేరిణి నాట్య విశారద కోర్సు పరీక్ష దరఖాస్తులో పేర్కొన్న విధంగా మీరు నాట్యం నేర్చుకున్న సంస్థపేరు మరియు మీ నాట్య గురువు వివరాలు ఖచ్చితంగా పొందుపర్చాలి. పొందుపర్చని అసంపూర్ణంగా ఉన్న దరఖాస్తును తిరస్కరించబడును.
9. పేరిణి నాట్య విశారద కోర్సు లెవల్స్ పరీక్షలకు హాజరగు విద్యార్థులు ప్రాయోగిక పరీక్షకు తమ గురువును లేదా గురువు సూచించిన వ్యక్తిని తప్పకుండా మీ వెంట తీసుకురావాల్సి ఉంటుంది (నట్టువాంగం కొరకు).

G. [signature]

**పరీక్షల నియంత్రణాధికారి**

# తెలంగాణ ప్రభుత్వం - భాషా సంస్కృతిక శాఖ
# నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ
తెలంగాణ.
## పరీక్షల విభాగం
Regd. No. 425/06

(BOARD FOR PROMOTION OF BHARATH CULTURE AND TRADITIONAL ARTS)
An ISO 9001-2015 Certified Body
C.No.: ICW-QCS-2024-5151190
Government of Telangana - Sangeetha Nataka Academy E.No.: TSNA/DANCE/115


నాట్యాచార్య జి. రంజిత్ కుమార్
పరీక్షల నియంత్రణాధికారి

OFFICE : # 11-29-136, Perini Nrutyalayam, 2nd Bank Colony, Ramnathpuri Road-5, Warangal-506002, Telangana, India.


## పేరిణి నాట్య విశారద కోర్స్ లెవల్స్ పరీక్షల నోటిఫికేషన్ - 2025

### నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ, వరంగల్, తెలంగాణ.

### బోర్డ్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ భారత్ కల్చర్ ఆండ్ ట్రెడిషనల్ ఆర్ట్స్ తెలంగాణ

**చీఫ్ ఎగ్జామినర్ శ్రీ గజ్జెల రంజిత్ కుమార్ MPA., M.A., B.Ed గారి ద్వారా జారీ చేయబడిన ఉత్తర్వులు**

**విషయం :** నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ - తెలంగాణ ద్వారా బోర్డ్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ భారత్ కల్చర్ ఆండ్ ట్రెడిషనల్ ఆర్ట్స్ తెలంగాణ **ISO 9001 2015 Certified Body** ద్వారా 2025 ఆగస్టు నెలలో నిర్వహించనున్న పేరిణి నాట్య విశారద పరీక్షలకు దరఖాస్తులకు ఆహ్వానం.

పేరిణి నాట్య విశారద పరీక్షల పేరిణి నాట్యంలో లెవల్ 1, 2, 3 & 4 లకు దరఖాస్తులు స్వీకరించబడుచున్నవి. దరఖాస్తులు చేరుటకు చివరి తేది July 21st (సోమవారం) 2025. ఆలస్యపు రుసుముతో (Penality) July 31st (గురువారం) 2025. ఇతర విషయ సమాచారం కొరకు ఎగ్జామ్ సెల్ వారిని సంప్రదించగలరు.

G. Ranjith Kumar

**Chief Examiner**

పేరిణి నాట్య విశారద

**Cell: 9393004755**